

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 27 నవంబర్ 2025 పేజీలు : 04


# సోషలిజంతోనే సమానత్వం

ఐక్యతతోనే సోషలిజం సాధింగలం: సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు




ర్యాలీగా వెళ్తున్న సిపిఎం నాయకులు






**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 26 ప్రభాతవార్త**

తార తమ్యాల్లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఖసోషలిజం ఔన్నత్యం సామ్రాజ్యవాద ప్రమాదంఖ అన్న అంశంపై నగరంలోని లలిత కళాపరిషత్ హాలులో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి టవర్‌క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు రెడ్‌షర్టు వాలంటీర్ల ప్రదర్శన జరిగింది. సిపిఎం నాయకులు, కార్యకర్తలతోపాటు, అభిమానులు రెడ్‌కలర్ డ్రస్సులు ధరించి వందలాది మందితో మార్చ్‌ఫాస్టు జరిగింది. ఈ సందర్భంగా జిందాబాద్ సిపిఎం అంటూ సాగిన ఈ ప్రదర్శన అందరినీ ఆకర్శించింది. అనంతరం సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సుల్లో బివి.రాఘవులు ప్రసంగించారు. సోషలిజం అంటే ఏమిటన్నది 1917లో రష్యాలో జార్ చక్రవర్తిని పదవీచ్యుతిని చేసి కార్మికులు, కర్షకులు రాజ్యాధికారం చేపట్టారని తెలిపారు. అప్పటి నుంచి 50 ఏళ్లపాటు రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందన్నది పరిశీలిస్తే సోషలిజం గొప్పతనం అర్థమవుతుందని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి, ఇలా అన్ని రంగాల్లో సమానత్వం సాధించిందని గుర్తు చేశారు. ప్రపంచం మొత్తం సోషలిజం వైపు చూస్తున్న తరుణంలో పెట్టుబడీదారి వ్యవస్థ కుట్రలు పన్ని ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసిందని పేర్కొన్నారు. ఇప్పుడు కూడా ప్రపంచంలో చైనా, క్యూబా తదితర దేశాలు పెట్టుబడీదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయన్నారు. తినడానికి తిండి, గూడులేని వారు అక్కడా ఇప్పటికీ పది శాతం మందిపైగానున్నారని చెప్పారు. వీటికి ప్రత్యామ్నాయం చూపుతారనని ముందుకొచ్చినందుకే ఆ దేశంలో జోహరన్ మంమదానీ అనే సోషలిస్టు వ్యక్తి న్యూయార్క్ నగర మేయర్ కాగలిగాడని చెప్పారు. ఆయన్ను గెలవనీయకూడదని అనేక రకాలుగా పెట్టుబడీదారులు ప్రయత్నాలు చేసినా ఫలించలేదని వివరించారు. భారతదేశంలోనూ అసమానతలు, దోపిడీలేని సోషలిస్టు నిర్మాణం జరగాలని అనేక ఏళ్లుగా ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆ ఆకాంక్షను నిజం చేసుకోవాలంటే పేదలంతా ఐక్యమై నిలబడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఉపాధిలేమి, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కలగాలంటే సోషలిజం ఒక్కటే మార్గమని సూచించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యలను ఈ పాలకులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రజా సంపదను దోచిపెట్టడం పనుల్లో పాలకులు నిమగమయ్యారన్నారు. ప్రధానమంత్రికి అత్యంత సన్నిహిత మిత్రుడైన గౌతమ్ ఆదానీ 2014కు ముందు వరకు దేశంలో వంద మంది సంపన్నుల జాబితాలో కూడా లేరని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల్లో ఆయన ప్రపంచలోనే అత్యంత పది మంది సంపన్నుల జాబితాలో చేరిపోయారని తెలిపారు. విమానాశ్రయాలు, ఓడరేవులతోపాటు, గనులు ఇలా పెద్దఎత్తున ప్రజా సంపదను అతడికి దోచిపెట్టారని విమర్శించారు. మరోవైపు తినడానికి తిండలేని, గూడులేని సామాన్యులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలోనూ పెద్దఎత్తున భూదోపిడి సాగుతోందని విమర్శించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పది లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వాలు ఉంటున్నాయన్నారు. ఒకవైపు రైతులు గిట్టుబాటు ధర లేక పంటలు పండించి కూడా నష్టపోయే పరిస్థితులుంటున్నాయన్నారు. సరైన విద్యలేదు. వైద్యం లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ బాధలన్నింటికీ పరిష్కారం పాలకులు మారితే కాదని ప్రభుత్వ విధానాలు మారాల్సిన అవసరముందన్నారు. ఈ పెట్టుబడీదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజమేనని, దాని సాధన కోసం అందరం కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప, రాష్ట్ర నాయకులు జి.ఓబుళు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాల రంగయ్య, నాగేంద్రకుమార్, నాయకులు ఆర్‌వి.నాయుడు, వెంకట నారాయణ, చంద్రిక, యమున, టి.రామాంజినేయులు, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి నగర నాయకులు ముర్తుజ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బివీ రాఘవులు

## మేయర్ వసీం.. నీ డివిజన్ లో ఒక్కసారి తిరిగితే..

# ప్రజలే నీకు సమాధానం ఇస్తారు

- ఎమ్మెల్యే ఏ అభివృద్ధి కార్యక్రమానికి అడ్డుపడ్డారో సమాధానం చెప్పాలి. - మేయర్ వసీం పై అర్బన్ టిడిపి నాయకుల ఆగ్రహం





మేయర్ డివిజన్లో పర్యటించి అపరిశుభ్రతను చూపుతున్న టిడిపి నాయకులు

**అనంతపురం నవంబర్ 26 ప్రభాతవార్త**

మేయర్ వసీం తన సొంత డివిజన్ లో ఒక్కసారి పర్యటిస్తే ప్రజలే ఆయనకి తగిన బుద్ధి చెబుతారని అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి పై మేయర్ చేసిన వ్యాఖ్యల మీద వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ సొంత డివిజన్ అయిన 38వ డివిజన్లో అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు బుధవారం పర్యటించారు. అక్కడ పార్కు ఉన్న అధ్వాన్న పరిస్థితిని, స్థానికంగా ఉన్న ప్రజలనడిగి కాలనీలో పరిస్థితులను తెలుసుకున్నారు. అన్నిచోట్ల అసలు మేయర్ ఎప్పుడు డివిజన్లో పర్యటించలేదన్న సమాధానం ప్రజల నుంచి వచ్చింది. అలాగే పార్కులో జిమ్ పరికరాలన్నీ అధ్వాన్న స్థితిలో ఉండటాన్ని టిడిపి నాయకులు ప్రత్యక్షంగా చూపించారు. మేయర్ వసీం తన డివిజన్ లో రెండు కోట్ల 40 లక్షల రూపాయల పనులు చేశారని చెప్పుకుంటున్నారని.. వాస్తవంగా అవి ఎక్కడ చేశారో చూపించాలన్నారు. కనీసం డ్రైనేజీ సమస్య కూడా ఇక్కడ తీర్చ లేదన్నారు. ఎక్కడ ఎవరిని కదిలించినా మేయర్ మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని టిడిపి నాయకులు అన్నారు. సుమారు 40 లక్షల రూపాయలకు పైగా వెచ్చించి పార్కు ఏర్పాటు చేస్తే... కనీసం అక్కడ పరికరాలు కూడా నిర్వహణ చేయలేని దుస్థితిలో మేయర్ ఉన్నారన్నారు. పైగా ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధికి అడ్డుపడుతున్నారంటూ అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఆయన 16 నెలలుగా అడ్డుపడి ఉంటే... గత మూడున్నర సంవత్సరాలలో మీరు ఏం చేశారని ప్రశ్నించారు. అర్బన్ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు లేకుండా చేస్తున్న ఘనత ఒక దగ్గుపాటి ప్రసాద్ కే దక్కుతుందన్నారు. నీ డివిజన్లో బినామీని ఏర్పాటు చేసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విషయాన్ని కూడా ఇక్కడ ప్రజలు స్పష్టంగా చెబుతున్నారన్నారు. అనంత వెంకట్రామిరెడ్డి భవిష్యత్తులో పోటీ చేసే అవకాశం లేదని.. ఆయనకు వెన్నుపోటు పొడిచి నువ్వు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నావా అంటూ నిలదీశారు. అందుకే ప్రతినిత్యం ఎమ్మెల్యేపై ఏదో ఒక విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది కార్పొరేటర్లు ఎమ్మెల్యే వద్దకు వెళ్తున్నారంటూ మేయర్ చేసిన వ్యాఖ్యల మీద కూడా వారు స్పందించారు. సుమారు 20 మందికి పైగా కార్పొరేటర్లు ఎమ్మెల్యే వద్దకు వచ్చి పనులు చేయించుకుంటున్నారని స్పష్టం చేశారు. మీరు పని చేయనందుకే పార్టీలకతీతంగా నగర అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందిస్తున్నారు కాబట్టి.. ఆయన వద్దకు వస్తున్నారని తేల్చి చెప్పారు. అసలు మేయర్ గా ఉండటానికి వసీం అర్హుడు కాదని టిడిపి నాయకులు అన్నారు. మరోసారి ఎమ్మెల్యే దగ్గుపాటి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నీ ఇంటిని ముట్టడించేందుకు కూడా వెనుకాడబోమని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు దాదు, పొట్లూరి కేశవ నాయుడు, వడ్డే వెంకటేష్, ఆటో హబ్ దాదు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటిపై రైతులు ఆందోళన చెందవద్దు

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జలవనరుల శాఖామంత్రికి వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



మంత్రి నిమ్మల రామానాయుడుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**పుట్లూరు, నవంబర్ 26 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలోని సుబ్బరాయసాగర్ వద్ద ఏర్పడిన గేటు సమస్యపై రైతులు ఆందోళన చెందవద్దని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలవడం జరిగింది. దీనిపై మంత్రి అత్యవసరంగా చర్యలు తీసుకుంటూ మెరుగైన సాంకేతిక నిపుణులను పంపించి, గేటు మరమ్మతు చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. అలాగే కలెక్టర్‌కు కూడా వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా పుట్లూరు మండలానికి శాశ్వత పరిష్కారంగా ఉన్న గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై కూడా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఇది నెరవేరితే దాదాపు 35 వేల ఎకరాల సాగుకు నీరు అందించడమే గాక, 15 గ్రామాల శాశ్వత తాగునీటి పరిష్కారం కూడా జరుగుతుందన్నారు. త్వరలోనే ఆమోదం తెలిపే విధంగా చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. ఈ ప్రక్రియలో కడప హెచ్‌ఎల్‌సి అధికారులు కూడా తమ పరిధిలో ఉన్నటువంటి అనుమతులు గురించి పరిశీలించడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఏర్పడిన తాత్కాలిక సమస్యను కలెక్టర్ అత్యవసరంగా పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభిస్తారన్నారు. అలాగే గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు ఆమోదం వచ్చే అవకాశం మరింత బలపడిందన్నారు. అంతేకాకుండా ఎంపిఆర్ డ్యామ్ గేట్లు మరమ్మతు పనులు 5.25 కోట్ల రూపాయలతో త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సుబ్బరాయసాగర్ నుండి పుట్లూరు, కోమటికుంట్ల, గరుగుచింతలపల్లి చెరువులకు తప్పకుండా నీరు అందేలా చర్యలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతానికి నీరు వృధా కాకుండా 29వ డిస్ట్రిబ్యూటరీ ద్వారా బొప్పేపల్లి చెరువుకు నీటిని మళ్లించామన్నారు. ప్రజలు, రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఇలా తాత్కాలిక సమస్యలను పరిష్కరించుకుంటూ శాశ్వత పరిష్కారాలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.

# పురుగుల అన్నం పై పరుగులు..!!

- "ప్రభాత వార్త" కథనాలతో కదిలిన... అధికార యంత్రాంగం, అధికార పార్టీ నేతలు
- గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో కమల భాయ్, తాసిల్దార్ మారుతి, డిప్యూటీ డివైఈవో జాన్ రెడ్డప్ప.
- పాఠశాలను శుభ్రం చేయించిన అధికారులు...
- హాస్టల్ వంటగదిని, ఆహారాన్ని పరిశీలించిన ఫుడ్ ఇన్స్పెక్టర్.
- ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు చికిత్సలు
- విద్యార్థులకు ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేసిన నిమ్మల శ్రీధర్
- విద్యార్థులను పరామర్శించి అండగా నిలిచిన టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి టీం



విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసిన అధికారుల బృందం




భోజన నాణ్యతను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు



పాఠశాలలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల నవంబర్ 26 ప్రభాత వార్త**

గోరంట్ల పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో పురుగుల అన్నంతో పాటు నాణ్యమైన భోజనం లేక 4 విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రికి చేరిన విషయం ప్రభాత వార్త దినపత్రికలో బుధవారం " నిర్లక్ష్యపు నీడలో గోరంట్ల గురుకుల పాఠశాల... వాచ్ మ్యానే వంట మాస్టర్ స్టూడెంట్స్ కి ఫుడ్ పాయిజన్ " అనే ప్రత్యేక కథనాలు ప్రముఖంగా విశ్లేషణాత్మకంగా బహిర్గతం కావడంతో అధికారుల బృందం మరియు అధికార పార్టీ నాయకులు మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పాఠశాలకు చేరుకొని తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మారుతి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సునీల్ కుమార్,ఇంచార్జ్ డివైఈఓ జాన్ రెడ్డప్ప లతో పాటు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, నాగే నాయక్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, వి ఆర్ ఓ అశోక్ కుమార్,మెడికల్ ఆఫీసర్ వాసు,వెంకటేశ్వర రావు తో పాటు వైద్య సిబ్బంది చేరుకొని వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు నిర్వహించారు, అలాగే విద్యార్థుల తో సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సిబ్బంది మాట్లాడుతూ...2022 సంవత్సరం నుండి వంట మనిషి లేకపోవడంతో పాఠశాలలో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న భాగ్యమ్మ తో పాటు స్కావెంజర్ ప్రమీలమ్మ ఇరువురు కలిసి విద్యార్థులకు అన్నం వండి పెడుతున్నారు, అదేవిధంగా వంటగది కూడా అధ్వానంగా ఉండడంతో పాటు ఎలుకలు తిరుగుతున్నాయని అధికారులకు తెలిపారు, అలాగే అన్నంలో కూడా పురుగులు వస్తున్నాయనీ విద్యార్థులు సక్రమంగా అన్నం కూడా తినలేక పోతున్నారని తెలిపారు, ఈ విషయంపై ఉన్నతాధి కారుల దృష్టికి తీసు కెళ్తామని తాసిల్దార్ హామీ ఇచ్చారు, మంత్రి సవితమ్మ వెంటనే స్పందించి మండల అధికారులకు నాయకులకు విద్యార్థులకు సహాయక చర్యలు చేపట్టాలని వైద్య సేవలు అందించాలని ఆదేశాలు అందించారు, 170 మంది విద్యార్థులకు ఓ అర్ ఎస్ ప్యాకెట్లు అందజేసిన... నిమ్మల శ్రీధర్. మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నిమ్మల శ్రీధర్ హాస్టల్లోని దాదాపు 170 మంది కి ఓ ఆర్ ఎస్ పాకెట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, మండల టిడిపి కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా,ఉమర్ ఖాన్,శ్రీనివాసులు, సుబహాన్ ,ఋషభ దేవుడు,పద్మావతి తదితరులు చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలని సిబ్బందినీ సూచనలు చేశారు,అలాగే తాసిల్దార్ మారుతి గ్రామపంచాయతీ సిబ్బందిని పిలిపించి పాఠశాల వంటగదితో పాటు ఆవరణంలో శుభ్రం చేయించారు,ఏదిఏమైనా ఇన్చార్జి ప్రిన్సిపాల్ విషయంలో సిబ్బంది మధ్య ఏర్పడిన వివాదం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు,ఈ విషయంపై డిప్యూటీ డి అండ్ హెచ్ ఓ సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో వారికి చికిత్సలు అందించామని,మిగిలిన విద్యార్థులకు జ్వరం,తలనొప్పి రావడంతో ఇబ్బందీ పడుతున్నారని వారికి కూడా చికిత్సలు అందిస్తున్నామనారు, అయితే వంట గది లో సుభ్రత లేదని,ఎలుకలు తిరుగుతున్నాయని, అన్నంలో పురుగులు వస్తున్నాయనీ తెలిపారు. శుభ్రత పాటించమని వేడి నీళ్ల తాగాలని సీజనల్ వ్యాధులు వాంతులు విరేచనాలు కాకుండా అవగాహన కల్పించామని తెలిపారు.

# రైతన్న మీకోసం" గ్రామ స్థాయిలో పటిష్టంగా అమలు చేయండి





వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

"రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో పటిష్టంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. పుట్టపర్తి స్థానిక కలెక్టరేట్లో బుధవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు వివిధ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , శ్రీ సత్యసాయి జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైన జిల్లా కావడంతో, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమార్థం చేపట్టిన "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి పటిష్టమైన, బలమైన విధానంతో అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు ఇంటికి వెళ్లి కార్యక్రమంలోని ఐదు ప్రధాన సూత్రాలు, వాటి ఉద్దేశాలు, రైతుకు అందే ప్రయోజనాల వివరాలు వివరంగా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమం కోసం రూపొందించిన ప్రత్యేక యాప్ ను ప్రతి రైతు డౌన్‌లోడ్ చేసుకునేందుకు సహాయపడాలని, యాప్ ఉపయోగం, దాని ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అర్హత కలిగిన ప్రతి రైతుకు డ్రిప్ సేద్యం ప్రయోజనం అందేలా చూడాలని, ఉద్యాన పంటల రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు ఇంటివద్దకే చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్, గృహ నిర్మాణం, ఆవాజ్ ప్లస్ సర్వే వంటి విభాగాల్లో జరుగుతున్న పనులపై వివరాలు తెలుసుకుని, సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసీ ఎం. మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వీఎస్ఎస్ శర్మ, మహేష్, ఆనంద్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 26-11-2025 PM 11:01 Page 1



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

గుమ్మఘట్ట నవంబర్ 26 ప్రభాతవార్త




రాజ్యాంగ దినోత్సవ వేడుకల దృశ్యం

మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రజాక్ వలి మరియు సిబ్బంది ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ జయ రాములు మరియు సిబ్బంది సమక్షంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి.తహశీల్దార్, ఎంపిడిఓ ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ,పాఠశాలలో కార్యాలయంలో బారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి బుధవారం ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అధికారులు జరుపుకున్నారు. తహసిల్దార్ రజాక్ వలి ఎంపిడిఓ జయరాములు మాట్లాడుతూ బారత రాజ్యాంగం నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రపంచంలో బారత రాజ్యాంగం ప్రజలకు హక్కులు బాధ్యతలు విధులను కల్పించడంతోపాటు నవ సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగ పితామహుడు, దూర దృష్టి కలిగిన రాజనీతి శాస్త్రజ్ఞుడు బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రతత్వం వంటి నాలుగు స్తంభాలచే నిర్మితమైనదని, అందులో పొందుపరిచిన సర్వసత్తాక, సామ్యవాద ,లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర వంటి ఉన్నత భావనాలు భారతీయుల జీవనాడిగా రూపొందిన రాజ్యాంగం మరో వందేళ్లయిన ఈ జగతిలో వర్ధిల్లే విధంగా చేయడమే ప్రపంచ మేధావి, భరతరత్న అవార్డు గ్రహీత అణగారిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవిశ్రాంత కృషి దాగుందని పేర్కొన్నారు.

## వ్యవస్థలకు దిశా నిర్దేశం భారత రాజ్యాంగం

డి.హిరెహాళ్ నవంబరు 26 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎంపీడీవో దాస్ నాయక్

భారతదేశంలోని అన్ని రంగాల ప్రభుత్వ వ్యవస్థలకు దిశా నిర్దేశం చేసేది భారత రాజ్యాంగ మని ఎంపీడీవో దాస్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం డి.హిరెహాళ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపీడీవో తమ సిబ్బందితో కలిసి రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధిలో పురోగతి సాధించడం కోసం అన్ని రంగాలందు అణగారిన సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించి దాని ద్వారా హక్కులు లభించేలా రాజ్యాంగంలో పొందుపరిచారని ఆయన తెలిపారు. రాజ్యాంగ అధినేత బిఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని ఆ మహానుభావుడికి మనమందరం రుణపడి ఉన్నామని అధికారికంగా భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం శుభసూచకమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం భారత రాజ్యాంగ ప్రవచనాన్ని సిబ్బంది సమక్షంలో చదివి వినిపించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి యోగానంద, పాలనాధికారి బలరాంరావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ రామచంద్ర, టైపిస్టు రాఘవ, ఉపాధి హామీ సిబ్బంది సిద్ధప్ప, ఎంపీడీవో సిబ్బంది నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కేటీఎస్ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం



విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు కళాశాల మైదానంలో రాజ్యాంగ పీఠికను శ్రద్ధగా పఠించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచంలో విశిష్టమైన అతి పెద్దదైన లిఖిత రాజ్యాంగం భారతదేశంలో ఉండటం మనకు గర్వకారణం అన్నారు. ఇంతకుముందు మనము చదివిన రాజ్యాంగ పీఠికను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత భావాన్ని కలిగి జీవించాలన్నారు. డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. అందరూ రాజ్యాంగాన్ని చదివి దాని గురించి తెలుసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుని పైన ఉందని, అందులో ముఖ్యంగా నేటి పాలకుల యొక్క బాధ్యత మరింతగా ఉంటుందని, ఏ స్థాయి వారైనా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని, అపుడే డాక్టర్బి.ఆర్అంబేద్కర్ ఆశయాలకు,ఆకాంక్షలకు అనుగుణంగా ఈభారతదేశం ముందుకు కొనసాగుతుందనీ అపుడే భారతీయ ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జీవించగలుగుతారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు వేదికను పంచుకుంటూ రాజ్యాంగంలోని ముఖ్యాంశాలను వివరించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.లక్ష్మీనారాయణ,సునీల్ కన్నా,బాల నరసింహులు, పరీషాఫిర్దోస్, పాలరాజు లక్ష్మీనారాయణ, జిసి వి ప్రసాద్ నాగరాజా రెడ్డి, వినోద్ కుమార్ మల్లికార్జున, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డి. నారాయణ, జి.కోదండరాములు దొడ్డ నాగప్ప మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఎన్.సీ.సీ క్యాడెట్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నా దృశ్యం

బ్రహ్మసముద్రం నవంబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ఉమాదేవి అధ్యక్షతన ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన ఎంపీడీవో అనంతరం మాట్లాడుతూ 1949 నవంబర్ 26న మనకు రాజ్యాంగం వచ్చిందని అప్పటినుంచి ఇప్పటివరకు నవంబర్ 26 తేదీన రాజ్యాంగ దినోత్సవంగా వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం రాజ్యాంగం దాని అంశం గురించి ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

హిందూపురం టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

పట్టణంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నుండి క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. బుధవారం హిందూపురం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో క్రిస్మస్, క్యాండిలైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు పట్టణానికి చెందిన ఆర్పీ సజీవన్, హిందూపురం ఒకటవ పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి ప్రతి ఒక్కరూ పాటించాల్సిన సూచనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమ క్షమాగుణం మంచితనం ఐక్యత కలిగి సమాజంలో ముందుకు నడవాలని సూచించారు. క్రైస్తవులు సమాజానికి ఉపయోగపడేందుకు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేవిడ్, యేసు రత్నం, జయరాజు, పాస్టర్ విజయ్ కుమార్, కోశాధికారి పాస్టర్ జేమ్స్, డేవిడ్ రాజు, రాజు, అబ్రహం, బాబి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవాన్ని కళ్యాణదుర్గం పట్టణంలో ఆర్య వైశ్యల జయం వంశీకులు భక్తులు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగానే జయం వంశోద్ధాలు పాల్గొని హారతులు పట్టారు. అదేవిధంగా మహిళలు కోలాట నృత్యం చేస్తూ సుబ్రమణ్య స్వామిని ఆరాధించారు. అలాగే రతాన్ని లాగుతున్నప్పుడు భక్తాదులు అరటికాయలు వేసి వాళ్ళ మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలు వినియోగం చేపట్టారు.రతాన్ని లాగుతున్న భక్తాదులు నృత్యం చేస్తున్న మహిళలు, ఈ కార్యక్రమం ఉదయం నుండి పట్టణంలో కొలహాలంగా ఉన్నది చుట్టూ పక్కల ప్రాంతాల వారు పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి జిల్లా అంతట మరి ఎక్కడెక్కడో ఉన్న జయం వంశీకులుపాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు భక్తి భావనలతో ఈరోజు ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమానికి వేలమంది మంది భక్తులు వస్తున్నారు అని పోలీసులు గట్టి బందోబస్త్ ఏర్పాటు చేసి ఎక్కడ ట్రాఫిక్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,

## పరువు హత్య పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించండి

### వాల్మీకి బోయ హక్కుల సమితి డిమాండ్

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త



పోలీసులకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఈనెల 21వ తేదీన జరిగిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన ఆనంద్ అనే యువ కుడిది ముమ్మాటికి పరువు హత్యగానే జరిగిందని ఈ నంఘటనపై పూర్తిగా విచారణ జరిపించి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబంతో కలిసి వాల్మీకి బోయ హక్కుల సమితి జిల్లా కార్యవర్గం నాయకులు బుధవారం కళ్యాణదుర్గం పట్టణ సిఐ హరినాథ్ కు వినతి పత్రం అందజేశారు వివరాల్లోకెళితే బ్రహ్మసముద్రం మండలం యనకల్లు గ్రామానికి చెందిన వాల్మీకి బోయ కులానికి చెందిన ఆనంద్ అదే గ్రామానికి చెందిన అభినయ అనే యువతీతో ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం జరిగిందని ఆమె మొదటి పెళ్లి చేసుకున్న వ్యక్తితో ఈ విషయం చెప్పడంతో అతను విడాకులు తీసుకున్నట్లు తెలిపారు అనంతరం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు చేసి తమ కుమారుడిని ఎక్కడికైనా దూరంగా పంపించాలని చెప్పడంతో ఉద్యోగం చేయడానికి బెంగళూరు పట్టణానికి ఏడాది క్రితం వెళ్లినట్లు తల్లిదండ్రులు తెలిపారు గత ఆరు రోజుల క్రితం తమ కుమారుడికి అభినయ వీడియో కాల్ చేసి తనకు రెండో వివాహం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని గ్రామానికి రావాల్సిందిగా కోరినట్లు వారు తెలిపారు ఈనెల 21న బెంగళూరు నుంచి వచ్చిన ఆనంద్ కళ్యాణదుర్గం పట్టణ సమీపంలోని రాయదుర్గం రహదారి పక్కన ముళ్లపొదల్లో అనుమానాస్పద స్థితిలో ఉండటం పరువుహత్యగా వారు తెలిపారు ఈ విషయమై పోలీసు అధికార యంత్రాంగం పూర్తిగా విచారణ జరిపించి బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. వాల్మీకి బోయ హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు మాధవయ్య ప్రధాన కార్యదర్శి కేశవ్ లీగల్ సెల్ రాఘువేంద్ర బీటీరామంజినేయులు తదితరులు వినతిపత్రం సమర్పించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కుందుర్పి, నవంబర్ 26, ప్రభాతవార్త



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం.

కుందుర్పి మండలం అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 76వ భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మాకు పార్లమెంట్ కార్యక్రమం జరిపారు. వారికి కేటాయించిన శాఖల వారీగా ప్రశ్నల రూపంలో మాట్లాడారు. స్పీకర్ స్థానంలో శిరీష, పార్లమెంట్ సభ్యులుగా మైనేంద్రి ,అలేఖ్య, మోనిక ,స్రవంతి ,శ్రీలేఖ ,రాధిక, అనూష ,బిందు శ్రీ, ప్రతిపక్ష సభ్యులుగా మణి,దీక్షిత్ ,తమ పాత్రలను నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మందులు వేసి నివాళులర్పించారు. పలువురు పాఠశాల సిబ్బంది మాట్లాడుతూ భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహోన్నతి వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మెన్ పద్మక్క మారుతి, ప్రధానోపాధ్యాయులు బి సి తిమ్మప్ప, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జయశ్రీ మరియు లక్ష్మన్న , పరమేశ్వర్, అనసూయమ్మ, సుగుణ,స్వరూపరాణి, వ్యాయమ ఉపాధ్యాయిని రేణుకమ్మ పాల్గొన్నారు. వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మారుతి బహుమతులు అందించారు.

## గ్రంథాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 26 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ సభ ఆమోదించిందని భారత రాజ్యాంగ ఆవశ్యకతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య సొంత ఇంటి కోసం భూమి పూజ

హిందూపురం నవంబర్ 26 ప్రభాతవార్త



భూమి పూజ చేస్తున్న దృశ్యం

స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురంలో సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, బాలాజీ భూమి పూజ చేశారు. పట్టణ శివారు ప్రాంతం లో పెనుకొండకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కొట్నూరు చెరువు ఎదురుగా 81 సెంట్ల స్థలాన్ని (9 టోటల్ సెంటిమెంట్) కొనుగోలు చేశారు. ప్రస్తుతం ప్రహరీ గోడను నిర్మించిన తర్వా త వచ్చే ఏడాది మాఘ మాసంలో బాలకృష్ణ దంపతులు ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తదుపరి పూర్తి స్థాయి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని టిడిపి వర్గాలు తెలిపాయి.

## ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేసిన సిడిపిఓ

కంబదూరు, నవంబర్ 26, ప్రభాతవార్త



ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేస్తున్న సిడిపిఓ పద్మావతి

కంబదూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కుందుర్పి ,శెట్టూరు, కంబదూరు అంగన్వాడీ కార్యకర్తలకు బుధవారం సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో సక్రమంగా ప్రీ స్కూల్ జరపాలని, మెనూ ప్రకారం వంట చేయాలని సూచించారు. అంతక మునుపు ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు సమావేశంలో బాల్య వివాహాల నిర్మూలనపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, సుశీల, భారతి, ఓబులమ్మ , అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

గుంతకల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు బి.శ్రీనివాసులు, సాకే నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లుగా మార్చిందన్నారు. అంగన్‌వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం లాంటి తరగతులను కార్మికులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. సామాజిక భద్రత, వృత్తిపర భద్రత కోడ్‌ల పేరుతో కార్మికులకు భద్రత కల్పిస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. కేవలం కార్పోరేట్ సంస్థల కోసమే లేబర్ కోడ్స్ నోటిఫై చేశారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసయ్య, జగదీష్, రంగనాయకులు, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాళ్లు ప్రమీల, భాగ్య పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో...రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

గోరంట్ల, నవంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా కళాశాలల ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలంల అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్‌ల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వక్తలు ప్రసంగిస్తూ రాజ్యాంగ ఆవిర్భావం దీని అవశ్యకతను విద్యార్థులకు వివరించారు. 2015 మునుపటి వాటి వరకు నవంబర్ 26న నేషనల్ లా డే గా జరుపుకునేవారని, 2015 నవంబర్ 19న ఒక గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని, ప్రతి సంవత్సరం నవంబర్ 26 తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని జరపాలని ఆమోదించారన్నారు. భారత రాజ్యాంగం భారత అత్యున్నత చట్టం ప్రభుత్వం మరియు దాని సంస్థల యొక్క ప్రాథమిక నియమావళి, నిర్మాణం, విధానాలు, అధికారాలు, విధులను మరియు పౌరుల యొక్క హక్కులు విధులను గుర్తించే చట్రాన్ని నిర్దేశించే వ్రాత పూర్వక పత్రం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కంబదూరులో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

కంబదూరు, నవంబర్ 26, ప్రభాతవార్త



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, ప్రజా సంఘాల నేతలు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, సీనియర్ నాయకులు రామస్వామి ,గోపి,రవి,ఆర్టీఐ తాలూకా అధ్యక్షుడు కిరణ్, వైసీపీ పట్టణ కార్యదర్శి రాజు, మైనార్టీ తాలూకా అధ్యక్షుడు దాదు,శివప్రసాద్, వంటారెడ్డిపల్లి వెంకటేశులు, ఎమ్మార్పీఎస్ నగేష్, వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు శ్రీకాంత్, మురళీ ,కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి గుడి నిర్మాణానికి రూ.25 వేలు విరాళం

చిలమత్తూరు, నవంబర్ 26 ప్రభాతవార్త



విరాళం అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరులో శ్రీఅయ్యప్పస్వామి గుడి నిర్మాణానికి డాక్యుమెంట్ రైటర్ సి.మహేశ్వరప్ప, కుమారుడు సాయిమిథున్ 25 వేల రూపాయల విరాళాన్ని బుధవారం అందచేశారు. మహేశ్వరప్ప మాట్లాడుతూ చిలమత్తూరులో శ్రీఅయ్యప్పస్వామి గుడి నిర్మాణం చేపడుతున్న అయ్యప్ప భక్తులకు సహకారం అందించాలనే సంకల్పంతో తన కుమారుడు సాయిమిథున్ వివాహ మహోత్సవం సందర్భంగా గుడి నిర్మాణానికి అయ్యప్ప భక్తులకు 25 వేల రూపాయల విరాళాన్ని అందించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డ్‌షాప్ సునీల్, గంగాధర్, మహేశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిగానపల్లిలో రైతన్న మీ కోసం కార్యక్రమం

కణేకల్, నవంబర్ 26 ప్రభాతవార్త



రైతన్న మీ కోసం కార్యక్రమం దృశ్యం

రాయదుర్గం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు, మండల కన్వీనర్ వన్నారెడ్డి ఆధ్వర్యంలో కణేకల్ మండలం రచ్చుమర్రి పంచాయతీ పరిధిలోని ఆదిగానపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు సంయుక్తంగా రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో అధికారులు రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి పొందే విధానాలు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, పంట సంరక్షణ, నీటి వినియోగం, ఎరువుల వినియోగంపై కీలక సూచనలు అందించారు. ప్రభుత్వం రైతుల ఆదాయం పెంచడానికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసిందని, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడమే లక్ష్యమని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.మండల కన్వీనర్ వన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మాట ఇచ్చినట్టే అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతలో భాగంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.7,000 జమ చేసినట్లుగా వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రతి రైతు కుటుంబం బాగుపడటం ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కణేకల్ మండల అధ్యక్షులు ఏ. వన్నారెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుదర్శన్, రచ్చుమర్రి పంచాయతీ సర్పంచ్ పి. రుద్రముని, నాయకులు కే. అంజినేయులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

గుత్తి, నవంబర్ 26 ప్రభాతవార్త



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలో బుధవారం సంవిధాన్ దివస్ కార్యక్రమం పురస్కరించుకుని 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో పలువురు మాట్లాడుతూ మహోన్నతమైన భావజాలాన్ని కలిగిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన దినంగా వారు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి విశాలాక్షి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి ఆధ్వర్యంలో కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైకాపా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆర్ఎస్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐఎం ఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుత్తి ఆర్ఎస్‌లో రైల్వే స్టేషన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సామాజిక అభ్యుదయవాదులు పూలమాలలు సమర్పించారు. భారత రాజ్యాంగం స్ఫూర్తిగా ప్రతిఒక్కరు నడుచుకోవాలని ఈసందర్భంగా ఆయా కార్యక్రమాల్లో వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## కన్నుల పండువగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం..!

-వైభవంగా కొనసాగిన స్వామివారి గ్రామోత్సవం

-భక్తిశ్రద్ధలతో ఉయ్యాలసేవ, శయనోత్సవం

ఉరవకొండ, నవంబరు 26 ప్రభాతవార్త



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మూలవిరాట్ ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

పట్టణంలోని ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర శుద్ధ షష్టి బుధవారం స్వామివారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. ఈనెల 23వ తేది నుండి ప్రారంభమైన స్వామివారి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, వి.శివకుమార శర్మ బృందం స్వామివారికి విశేష అభిషేకము, అలంకరణ అనంతరం సుబ్రమణ్య గాయత్రీ హవనము, పూర్ణాహుతి, బ్రహ్మాచారుల పూజలు నిర్వహించారు. అనంతరం



సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లభిజిత్ లగ్నములో శ్రీవల్లి, దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను దేవస్థానం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పెళ్లి పందిరిలోకి తీసుకొచ్చి వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య సాంప్రదాయం ప్రకారం కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామివార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌లో కొలువు దీర్చి మేళతాళాలతో పట్టణంలో గ్రామోత్సవం అనంతరం డోలనోత్సవం నిర్వహించారు. రాత్రి ఉయ్యాలసేవ, వేదపారాయణం, స్వస్థివాచనము, మహామంగళహారతి, శయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మధ్యాన్నం కళ్యాణోత్సవం అనంతరం పెద్దఎత్తున హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం వసంతోత్సవం, ధ్వజా అవరోహణ కార్యక్రమాలతో షష్టి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవాల కార్యకర్తలు కె.రామారావు, డా॥కె.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

04ATP26_04ATP26.qxd 26-11-2025 PM 11:30 Page 1



# ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండ

## కొత్తచెరువు ముతవల్లి లకు గౌరవ వేతనాల ఆర్థిక చెక్కును అందజేసిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్త చెరువు నవంబర్ 26 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తచెరువు మండలంలోని మసీదులో పనిచేస్తున్న మత పెద్దలు నలుగురు ముతవల్లిలకు మూడు లక్షల అరవై వేల రూపాయల గౌరవ వేతనం చెక్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాటాడుతూ మైనార్టీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే మసీదులో పనిచేస్తున్న మతవల్లిలకు గౌరవేతనం పెంచిందని గుర్తు చేశారు మైనార్టీలంతా కూటమి ప్రభు త్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జీవితాంతం గుర్తు పెట్టుకోవా లని కోరారు. ఈ కార్యక్ర మంలో కొత్తచెరువు ముస్లిం మైనార్టీలు చెందిన మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా ముస్లిం పెద్దలు తెదేప నాయకులు పాల్గొన్నారు.



గౌరవ వేతనం చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి దృశ్యం.

# కార్మిక, కర్షక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

## - తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు
## - 2021లో ఇచ్చిన హామీ మేరకు పంటల మద్దతు ధరల అమలు చట్టం చేయాలని డిమాండ్

ఉరవకొండ, నవంబరు 26 ప్రభాతవార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక, రైతు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను విడనాడాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా-ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బుధవారం ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఓబులు మాట్లాడుతూ నవంబరు 26 నాటికి ఢిల్లీలో రైతు ఉద్యమం జరిగి 5 సంవత్సరాలు అయిందని ఆ చారిత్రాత్మక పోరాటంలో 736 మంది రైతులు అమరులయ్యారన్నారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశ చరిత్రలో అత్యంత పెద్ద పోరాటంగా రైతు ఉద్యమం నిలిచిందని కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాల రద్దు కోసం రైతాంగం సాగించిన పోరాటం కార్మిక వర్గం మద్దతుతో ఏడాదిపాటు సాగించి ప్రభుత్వ మెడలు వంచడం జరిగిందన్నారు. 2021 డిసెంబరు 9న రైతు సంఘాలకు ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీ ను నిలబెట్టుకోకుండా ద్రోహపూరితంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. అప్పటి నుండి సీ2 ప్లస్ 50 మద్దతు ధరల చట్టాల కోసం రైతుల, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి కోసం సంయుక్త కిసాన్ మోర్చా పోరా టాలు సాగిస్తూ వచ్చిందన్నారు. ఫలితంగా గత ఎన్నికల్లో బీజేపీ స్వంత మెజార్టీను కోల్పోయిందన్నారు. తిరిగి మూడుసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలమైన మార్కెట్ల చట్టాలను, మొత్తం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసే విద్యుత్ చట్టాన్ని చేయాలనుకుందని తగిన నష్టపరిహారం ఇవ్వకుండా భూసేకరణ చేయడానికి పూనుకుందన్నారు. ఈ ఏడాది ఎరువుల కొరత, బ్లాక్ మార్కెటింగ్, పంటలను కనీస మద్దతు ధరలు కూడా లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, రైతాంగాన్ని మరింత కృంగదీశాయన్నారు. బాధితులకు నష్టపరిహారం, పంటల బీమా నామ మాత్రమేనని, ఉపాధి హామీకు నిధులు కోత విధించి వ్యవసాయ రాయి తీలు సైతం కోత విధించారని వాపోయా రు. ఈక్రమంలోనే 19 డిమా ండ్లతో నిరసన చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించిం దన్నారు. మద్దతు ధరల అమలు చట్టం చేయాల ని, పంటల సేకరణ, ప్రాసెసింగ్, విలువ జోడింపు, అమ్మకాలపై మిగులులో రైతులకు వాటా ఇచ్చే విధం గా రూపొందించి దేశవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లు అన్నింటినీ అన్ని పంటలను కనీస మద్దతు ధరలకు కొనే కేంద్రాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎరువులపై కోత విధించిన 87వేల కోట్ల రాయితీను పునరుద్ధరించాలని, బ్లాక్ మార్కెట్‌ను నివారించాలని, రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు 10వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని, జీఎస్టీ చట్టాన్ని సవరించాలని, రాష్ట్రాలకు 60శాతం వాటా హక్కులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ .రంగారెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి బి.వెంకటేశులు, రైతు సంఘం మండల అధ్యక్షులు కె.సిద్దప్ప, సీనియర్ నాయకులు బి.జ్ఞానమూర్తి, కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, రామాంజినేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు తదితరులు

# రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి

## అధికారులు పేద ప్రజలకు తమ సేవలు అందించాలి : జిల్లా జడ్జ్

అనంతపురం రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:

ప్రపంచంలో కెల్లా అత్యున్నత రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒకరూ నడుచుకోవాలని, సదరు మార్గదర్శకాల మేరకు అధికారులు అందరూ బాధ్యతగా పేద ప్రజలకు తమ సేవలు అందించాలని జిల్లా జడ్జ్, తాసిల్దార్ మోహన్ కుమార్, ఎంపీడీవో దివాకర్ పేర్కొ న్నారు. బుధవారం అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ప్రభుత్వ కార్యాల యాల్లో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినాన్ని ఘనంగా ఈ సంవత్స రం హమారా సంవిధాన్... హమారా స్వాభిమాన్ థీమ్‌తో నిర్వహించాలన్న సూచనల మేరకు జిల్లా జడ్జ్ మండల అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా జడ్జి, తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక మేరకు జిల్లా జడ్జ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరకాలం మన ప్రజలందరి మదిలో ఉన్నారన్నారు. పలుమార్లు మేథోమథనం అనంతరం రాజ్యాంగ ఒరూపొందించిందన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న"సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగాజరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని, 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వా మ్య దేశంగా అధికారికంగా మారిందని అన్నారు. నేడు అన్ని ప్రభుత్వ కార్యా లయాలలో అధికారులు రాజ్యాంగ ప్రవేశిక చదివి ప్రతిజ్ఞ చేయడం జరుగుతోందని తెలిపారు. రాజ్యా ంగ ప్రవేశికలోని ప్రతి పదం ఎంతో మహోన్నతమైన భావజా లాన్ని కలిగి ఉన్నదని, సార్వభౌమ, సామ్య వాద, లౌకిక, ప్రజాస్వా మ్యం, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి హామీ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు గా మనం ప్రజాసేవలో రాజ్యాంగ స్ఫూర్తిగా పనితీరు ఉండాలని, పేద ప్రజల అభ్యున్నతికి వారి సంక్షేమా నికి అభివృద్ధికి మనసా వాచా కర్మణా బాధ్యతగా అంకితభా వంతో పనిచేయాలని రాజ్యాంగ ప్రవేశిక దినాన్ని అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామంలో నిర్వహించుకోవడం ఎం తో సంతోషంగా ఉందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి, వీఆర్వో రామకృష్ణ,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా జడ్జి, జడ్జికి స్వాగతం పలుకుతున్న అధికారులు

# రైతన్నా - మీ కోసం వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబర్ 26 ప్రభాతవార్త

రైతన్నల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్నా - మీకోసం వారోత్సవాల్లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. 3వరోజు బుధవారం మండల పరిధిలోని జి.కొట్టాల గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులతో ముఖాముఖి నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. లాభసాటి వ్యవసాయం కోసం రైతులకు మెరుగైన మెళకువలు, సూచనలు ఇవ్వడం కోసమే ఈ కార్యక్రమం తీసుకొచ్చామన్నారు. వ్యవసాయ అధికారులు నిబద్ధతతో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మండల పరిధిలోని గుత్తి మార్కెట్ యార్డులో పత్తిని ప్రభుత్వమే కొనుగోలు చేసి క్వింటాలుకు 8,115 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందించే సబ్సిడీ వ్యవసాయ పరికరాలు, విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ గుమ్మ నూరు నారాయణస్వామి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, వ్యవ సాయ అధికారిని లీనా వసుం ధర, డిప్యూటీ ఎంపిడిఓ నాగ భూషణం, పిడిఓ నవీన్, ఎంపిఈఓలు నాగరాజు, అనిత, అఖిల్, రైతులు పాల్గొన్నారు.



వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## - సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



నిరసన ర్యాలీలో పాల్గొన్న బివి.రాఘవులు

కదిరి, నవంబర్ 26 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పాత చట్టాల్లో ఉన్న కొద్దిపాటి హక్కులను రద్దు చేసి పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు విమర్శించారు. బుధవారం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్ అర్ అండ్‌బి బంగ్లా నుంచి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, సిపిఎం రాష్ట్ర కారయవర్గ సభ్యులు రాంభూ పాల్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బివి. రాఘవులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధిం చుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాత చట్టాల్లో ఉన్న కొద్దిపాటి హక్కుల ను రద్దు చేసి పెట్టుబడి దారుల కోసం కార్మిక చట్టాలను లేబర్ కోడ్స్‌గా మార్చిందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం అడిగే హక్కు, సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేయడం మన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయ డమే అన్నారు. కార్మికుల సంక్షేమం కోసమే పని చేస్తు న్నామని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ప్రభుత్వ శాఖలలో, పథకాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మి కులకు కనీస వేతనం ఎందుకు ఇవ్వ డం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల పాలిట శాపంగా ఉన్న లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని వారు డిమా ండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాం భూపాల్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కార్యకర్తలు 40 రోజులపాటు సమ్మేచే స్తుంటే శిభిరాలకు వచ్చి మద్దతు తెలిపినటువంటి చంద్రబాబు, లోకేష్‌లు అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా కార్యకర్తలకు జీతాలు ఎందుకు పెంచలేదో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే భవిష్యత్తులో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్ నరసింహులు, లక్ష్మినారాయణ, సాంబశివ, బాబ జాన్, నాయకులు జగన్‌మోహన్, రామ్మోహన్, ముస్తక్, అంగన్‌వాడీ నాయకురాలు సుజాత, ప్రమీళ, రంగమ్మ, ఆశావర్క ర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతో అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

## ఉద్యాన శాఖ అధికారి ఎం.శైలజ

బుక్కరాయసముద్రం నవంబర్ 26 ప్రభాతవార్త

ముందస్తు ప్రణాళికతో అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం డిశంబర్,జనవరి నెలలో కోతకొచ్చె పంటల వివరాలను తెలియజేయాలని ఉద్యాన శాఖ అధికారి ఎం.శైలజ అన్నారు.బుధవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అరటి రైతు రుషిరెడ్డి రెండవ పంట కోతను క్షేత్రస్థాయిలో సందర్శించడం అయినది.రైతుకు సంబందించిన 24 టన్నులు ఢిల్లీ మార్కెట్‌కు టన్ను అరటిని 5000 చొప్పున మార్కెట్‌చేసుకోవడం జరిగింది.డిశంబర్,జనవరి నెలలో కోతకొచ్చే పంటల పైన మరింత నాణ్యత వచ్చే విధంగా అరటి పంటలో ఫ్రూట్‌కేర్ ఆక్టివిటీ విధానాలు తెగులు చీడపీడన నివారణ పైన చేపట్టవలసిన యాజమాన్య పద్దతుల పైన అవగాహన కల్పించడమైనది.నాణ్యమైన అరటి ఉత్పత్తిని ఇరాను ఇరాక్ దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుంది అదేవిధంగా ఎగుమతి అయ్యే అరటికి కూడ వచ్చేఅవకాశం ఉంది దీనివలన లోకల్ మార్కెట్‌లో కూడ మంచి ధర పెరిగే అవకాశం ఉందన్నారు.ఇటువంటి విషయాల పైన రైతులకు అవగాహన కల్పించడం అయినది.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి శైలజ తోపాటు గ్రామ అగ్రికల్చర్ సిబ్బంది మధు,రైతులు తదితిరులు పాల్గొన్నారు.





ఢీల్లీ మార్కెట్‌కు తరలిస్తు అరటి

# చెరువు ఆయకట్టు సాగు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

బుక్కపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

బుక్కపట్నం చెరువులో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పాల్గొని జల హారతి ఇచ్చి బుక్కపట్నం చెరువు ఆయకట్టు నీటిని విడుదల చేశారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని 193 చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు నింపడం జరిగినదనీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం చెరువులకు నీరు నింపి జలహారతులు చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. తద్వారా రైతుల భూములు పచ్చని పంటలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.



జల హారతి లో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

# వైసీపీ నుండి తెదేపాలోకి చేరిక



పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు

బుక్కపట్నం, నవంబర్ 26, ప్రభాతవార్త

బుకపట్నం మండలం యర్లంపల్లి గ్రామానికి చెందిన 36 కుటుంబాలు బుధవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని లు చూసి టీడీపీలో చేరామని వారు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపిక

అనంతపురం, నవంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు అనంతపురం జిల్లా నుండి రెండు జట్లు ఎంపికైనట్లు జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.పి.చిత్తప్ప, కె.వీరరాజు సోమవారం తెలియ చేశారు. ఎంపికైన వారిలో ప్రభుత్వ హై స్కూల్స్ విభాగం నుండి గుమ్మగట్ట మండ లం గోనబావి మహాత్మ జ్యోతి రావు పూలే బీసీ గర్ల్స్ రెసిడెన్షియల్ హై స్కూల్ కు చెందిన 8, 9, 10వ తరగతి విద్యార్థునిలు ఎస్.వర్షిని, సి.నిహా రిక, ఎన్.శ్రీలక్ష్మి ఉన్నట్లు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ విభాగం నుండి రాప్తాడు మండలం గొల్లపల్లి మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎ. సాయి చరిత, పి.సుదర్శన్ రెడ్డి, పి.అమరే శ్వర్ రెడ్డి ఎంపికయ్యారని అన్నారు. ఆయా విభాగాలలో నిర్వహించిన పోటీలలో మొదటి స్థానంలో వచ్చిన వారిని మాత్రమే రాష్ట్ర కమిటీకి ఎంపిక చేయడం జరిగిందని, వీరంతా డిసెంబర్ 21, 22, 23 తేదీలలో కాకినాడ లో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ జెవివి జిల్లా నాయ కులు అభినందించినట్లు వారు తెలియజేశారు.



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

## ప్రథమ సోవియట్ సోషలిస్ట్ విప్లవ దినోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలో రెడ్ వాలంటీర్ల కవాతు, అనంతపురం సోషలిజం ఆవశ్యకత - సామ్రాజ్యవాద ప్రమాదం అనే అంశం మీద సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి.వి.రాఘవులు, ఇతర నేతలతో సదస్సు నిర్వహిస్తున్న దృశ్యాలు









# ప్రపంచానికే ఆదర్శం భారత రాజ్యాంగం - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచానికే భారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తోందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మాత్రమే సాధ్యమైందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగం దిక్సూచిగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులను కాపాడుకుంటూనే తోటి వారి హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్యతోపాటు కార్యాలయ ఈఓలు విజయభాస్కర్‌రెడ్డి, నియాజ్, లెక్కల శ్రీనివాసులు, నందకిషోర్‌లతోపాటు పలువురు ఎంపిడిఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ